నవభూమి
హైదరాబాద్
20 మే,2025 మంగళవారం|పేజీలు:10
www.epaper.navabhoomi.in

# కూకట్‌పల్లిలో హైడ్రా కూల్చివేతలు

- కూకట్‌పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్
- లేఅవుట్లో ఏళ్లుగా భూ వివాదానికి హైడ్రా చెక్
- లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం
- సర్వేనెంబర్ 145లో 9.27 ఎకరాల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్
- 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్‌లో ప్లాట్లను కొనుగోలు
- ఆ స్థలం మాదని శివదుర్గా ప్రసాద్,మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమణ
- న్యాయస్థానంలో గెలిచినా,స్టే తెచ్చుకొన్న శివదుర్గా ప్రసాద్
- స్టే వెకేట్ అయినా స్థలాన్ని వదలని కబ్జాదారుడు
- హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణలన్నీ కూల్చివేత
- హర్షం వ్యక్తం చేసిన స్థలం యజమానులు..హైడ్రాకు కృతజ్ఞతలు

మరిన్ని వివరాలు 5వ పేజీలో

**కూకట్‌పల్లి-నవభూమిప్రతినిధి**

హైడ్రా మరొకమారు అక్రమార్కుల భరతం పట్టడానికి రంగంలోకి దిగింది. కూకట్పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి చెక్ పెట్టింది. ఈ లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న ఈ లేఅవుట్ ను హైడ్రా అధికారులు విడిపించి అసలు యజమానులకు అప్పగించారు. డైమండ్ ఎస్టేట్స్ లే అవుట్ కబ్జా హైదర్ నగర్ డివిజన్లోని సర్వేనెంబర్ 145లో సుమారు 9 ఎకరాల 27 గుంటల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ ఏర్పాటు చేశారు. అయితే 2000 సంవత్సరంలో 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్‌లో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆ స్థలం తమదని శివ దుర్గ ప్రసాద్ అనే ఒక వ్యక్తి మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. కోర్టులో గెలిచిన అసలు యజమానులు అసలు యజమానులు ప్లాట్ల వద్దకు రాకుండా, న్యాయస్థానం నుండి స్టే తెచ్చుకుని అసలు యజమానులను ఇబ్బంది పెట్టారు. ఇక్కడ 79మంది ప్లాట్ల యజమానులు కోర్టు మెట్లెక్కారు. న్యాయ పోరాటం చేసి సుదీర్ఘ విచారణ తర్వాత గత సంవత్సరం సెప్టెంబర్లో శివ దుర్గ ప్రసాద్ పైన కేసు గెలిచారు. న్యాయస్థానం ఈ స్థలాలు బాధితులకు చెందుతాయని తీర్పు ఇవ్వడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ కబ్జాదారులు మాత్రం స్థలాన్ని ఖాళీ చేసిపోలేదు. హైడ్రా కబ్జా దారుల కట్టడాల కూల్చివేత, అసలు యజమానులకు అప్పగింత దీంతో బాధితులంతా ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు.



వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి నేడు కబ్జాదారులు కట్టిన నిర్మాణాలను కూల్చివేసి, ఆ లే అవుట్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసలు యజమానులకు స్థలాన్ని ఇవ్వడంతో 79 మంది మధ్య తరగతి వర్గాలకు చెందిన యజమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. %ూశ్రీంశీ =ముం% ఆంజనేయ స్వామి మా ఇంటికి వచ్చారని అనసూయ ఎమోషనల్ హైడ్రాకు ధన్యవాదాలు తెలిపిన స్థల యజమానులు వారంతా హైడ్రా పనితీరుకు జయ జయ ద్వానాలు పలికి సుదీర్ఘ పోరాటం తర్వాత తమ స్థలాన్ని దక్కించుకున్నారు. వారంతా అక్రమార్కుల చెర నుండి తమ స్థలాన్ని విడిపించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.




# 5364 ఇందిరమ్మ ఇండ్లకు రూ. 53.64 కోట్లు చెల్లింపు

- ఇప్పటివరకు 20,104 ఇండ్ల గ్రౌండింగ్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19 :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇండ్లనిర్మాణ పనులు పూర్తయిన మేరకు ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బేస్ మెంట్ పూర్తిచేసుకున్న 1383 ఇండ్లకు , గోడలు పూర్తియిన 224 ఇండ్లకు సోమవారం నాడు 16.07 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు బేస్ మెంట్, గోడలు పూర్తిచేసుకున్న 5, 364 లబ్దిదారులకు రూ, 53.64 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.సోమవారం నాడు జూమ్ మీటింగ్ ద్వారా లబ్దిదారుల చెల్లింపులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు 20,104 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని ఇందులో 5140 ఇండ్లు బేస్‌మెంట్, 300 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో పది ఇండ్లు శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నామని తెలిపారు. బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. వానాకాలాన్ని దృష్టిలోపెట్టుకొని వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిజరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# భూమి విక్రయం విషయంలో ముగ్గురిపై కేసు నమోదు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

**కూకట్ పల్లి, మే17, (నవభూమి ప్రతినిధి) :** భూమి విక్రయం పేరుతో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని రూ.1 కోటి మేర మోసం చేసిన ఘటన కే బి హెచ్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడైన సౌత్ మురారి మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... సనత్ నగర్ లో నివసించే మురారి మోహన్ గత 15 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. 2022లో మల్లికార్జున అనే వ్యక్తి సుమారు 11 ఎకరాల భూమి ఉందని తెలిపి, సతీష్ రెడ్డి, జయశ్రీ అనే వ్యక్తుల పరిచయం చేశాడు. వారి మాటలను నమ్మిన మురారి, మొత్తం రూ.1 కోటి నగదు, చెక్కుల రూపంలో సతీష్ రెడ్డికి దశలవారీగా చెల్లించారు. చివరికి భూమి రిజిస్ట్రేషన్ కోసం జయశ్రీ మరో రూ.1 కోటి డిమాండ్ చేయడంతో మోసపోయానని గుర్తించారు. జయశ్రీ తన భర్త బ్రహ్మానంద రెడ్డితో కలిసి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు పోలీసులు మల్లికార్జున, సతీష్ రెడ్డి, జయశ్రీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అన్నిమల్లె అనిల్ కుమార్ సారధి బృందం కళా ప్రదర్శనలు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19 :** వ తారీకు సోమవారం నాడు వనస్థలిపురం డివిజన్లోని శాంతినగర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక సారధి అనిల్ కుమార్ బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, సన్న బియ్యం పంపిణీ పై జానపద గేయాలు ద్వారా అవగాహన కల్పించారు

## శ్రీ శ్రీ శివ్వంపేట పోచమ్మ మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ ఈటల



**మేడ్చల్-మే 19:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరులో శ్రీ శివ్వంపేట పోచమ్మ- మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ ఏడాది మంచి వర్షాలు పడి రైతులందరూ సంతోషంగా ఉండాలని,ప్రజలందరూ చల్లగా ఉండేలా దీవించాలని కోరుకున్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ, స్థానిక నాయకులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# గుల్జార్ హౌస్ దుర్ఘటన బాధాకరం

■ **గాంధీ భవన్ మీడియా సమావేశంలో జగ్గారెడ్డి**



**ఖైరతాబాద్ మే 19( నవభూమి ప్రతినిధి)-** గుల్జార్ హౌస్ లో 17 మంది మృతి చెందటం బాధాకరం అని గాంధీ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే జి హెచ్ ఎం సి. అధికారులను అలెర్ట్ చేశారు.సీఎం అక్కడికి వెళ్తే అధికారులు డిస్టబ్ అవుతారని ఆలోచన సిఎం చేశారు.అందుకే అధికారులు..మంత్రులను అలెర్ట్ చేసి.. సహాయక చర్యలు చేశారు సీఎం రేవంత్ఎంత చేసినా... జరగాల్సిన ప్రాణ నష్టం జరిగిపోయింది.ప్రమాదం లో నా సన్నిహితుడి కుటుంబం కూడా ఉంది.కిషన్ రెడ్డి కూడావచ్చాడు బాధ్యతకదా వచ్చాడు కేంద్రమంత్రి అవసరం ఐతే ప్రధాని తో మాట్లాడాలి లేదంటే నేరుగా సీఎం కి ఫోన్ చేసి సూచనలు ఇవ్వచ్చు,కిషన్ రెడ్డి ఏం చేయాలి అనేది మానేసి...బురద జల్లే పని చేశారు. కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి.గల్లి లీడర్ గా మాట్లాడారు..బాధ అనిపించింది.కిషన్ రెడ్డి ఆ టైప్ కాదుకానీ నిన్న అలా చేసి ఉండాల్సిందికాదు.నాక్కూడా ఆయనతో మంచి పరిచయం అయ్యింది.కేటీఆర్ చెప్పి పంపించి ఉంటాడు అని నాకో మిత్రుడు చెప్పారు. మోడీ చెప్తే వస్తాడు కానీ కేటీఆర్ చెప్తే వస్తాడా అని అనుమానం వచ్చింది.17 మంది చనిపోవడం సాధారణ విషయం కాదుసీఎం రేవంత్ కి కూడా 17 మంది బతికించాలి అనే ఉంటది.గుజరాత్ లో వంతెన కూలి 140 మంది చనిపోయారురాహుల్ గాంధీ ఏమన్నా అన్నాడా మోడినికిషన్ రెడ్డి వచ్చి బురద జల్లాడు కిషన్ రెడ్డి భారత్ మాత యాత్ర చేశారుమంచి యాత్ర కానీ పటాకులు కాలిస్తే ఇద్దరు చనిపోయారు. ట్యాంక్ బండ్లో పడి చనిపోయాడు ఓ వ్యక్తి అప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యో పాపం అని వదిలేశాడు కానీ కిషన్ రెడ్డి. ఎందయ్యా ఇది అనలేదు కదా. సరిదిద్దల్సింది పోయిఇలా విమర్శలు చేయడం ఏంది, సీఎం కి ఫోన్ చేసి సమస్యలు ఉంటేచెప్పాల్సింది చర్లపల్లి రైల్వే స్టేషన్ మోడీ ఆన్ లైన్ లో ఓపెన్ చేశారు వర్షం వస్తె రేకులు ఎగిరిపోయాయి సీఎం రేవంత్ విమర్శ చేశాడా అని ఎద్దేవా చేశారు.బాధ్యతగా సీఎం వ్యవహారం చేశారు.కానీ మీరు బాధ్యత లేకుండా వ్యవహారంచేస్తున్నారు. కిషన్రెడ్డితపనఎంతసేపు.రాజకీయం చేయాలని, ఆ ఆలోచన తప్పు,కేటీఆర్ చెప్తే కిషన్ రెడ్డి మాట్లాడారు అని ప్రచారం జరుగుతుంది.కిషన్ రెడ్డి విమర్శలు మానుకో సర్వీస్ చేయడం నేర్చుకో జగ్గారెడ్డి హితవు పలికారు

# శ్రీశైలంలో శిఖర దర్శనంతో మోక్షం

- ■ నేరేడ్మెట్లోని రాజగోపురం దర్శనంతోనే శివానుగ్రహం
- ■ శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ
- ■ నేరేడ్మెట్ శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ రాజగోపురం వైభవంగా ప్రారంభం
- ■ భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం, మారుమోగిన శివనామ స్మరణ







**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారీ స్థాయిలో నిర్మించిన ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సోమవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ రాక సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన నేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో ఐదు కలశాలకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ట, సతీ సమేత నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామదేవతలు శ్రీ నల్ల పోచమ్మ ,శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల వాహన యంత్ర ప్రతిష్టలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తూ శ్రీశైలంలో శిఖర దర్శనం వల్ల ముక్తి లభిస్తుందని , నేరేడ్మెట్ లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ రాజగోపురం సందర్శిస్తే శివానుగ్రహం కలుగుతుందని స్వామీజీ స్పష్టం చేశారు. ఇక్కడి ఆలయం మంచి క్షేత్రంగా విరాజిల్లుతుందని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథుడు ఇక్కడ సాక్షాత్తుగా ఉన్నారని అన్నారు. చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పండ్లు పూలు దక్షిణ సమర్పించారు. అనంతరం స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ రాజగోపురం యంత్ర శిఖర ప్రతిష్ట సందర్భంగా భారీ స్థాయిలో భక్తజనం తరలివచ్చారు. నేరేడుమెట్ పరిసర ప్రాంతాలలోని వివిధ దేవాలయాల కమిటీ వారు ఆలయ రాజగోపురం సందర్శించారు ఈ సందర్భంగా పలువురు దాతలను , ఆలయాల కమిటీల నిర్వాహకులను శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు గత మూడు రోజులుగా కొనసాగిన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జిఎం రమేష్, అధ్యక్షులు బి ఎం రాజారామ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రాజు ,ఆలయ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజుతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు రోడ్ డైవర్షన్ చేసి రాజగోపురం శిఖర ప్రతిష్ట సజావుగా జరిగేందుకు సహకరించారు.

# బచ్చుమల్లీ, సతీష్ రెడ్డిలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన గాదె శివ చౌదరి

**కూకట్ పల్లి, మే19, (నవభూమి ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ లీడర్ గాదె శివచౌదరి, తనపై నిందలు వేస్తూ, అశ్లీల పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని కే బి హెచ్ పి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన 03.04.2025 న సాయంత్రం 5:30 గంటలకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దాఖలు చేశారు. శివచౌదరి తెలిపిన వివరాల ప్రకారం... తాను గత కొంతకాలంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తున్నాడని, గతంలో తనతో కలిసి పనిచేసిన బచ్చుమల్లి అనే వ్యక్తి తన ఎదుగుదలపై అసూయతో వ్యతిరేక ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. బచ్చుమల్లి ప్రస్తుతం పార్టీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, శేరి సతీష్ రెడ్డి పేరిట తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని పేర్కొన్నారు. శివచౌదరి అభియోగాల ప్రకారం, బచ్చుమల్లి ప్రేరేపణతో శేరి సతీష్ రెడ్డి కూడా తనపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. తనను అప్రతిష్ఠకు గురిచేయాలనే ఉద్దేశంతో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీస్ అధికారులు విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన అసలు పిటిషన్ను న్యాయస్థాన అనుమతి కోసం పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# సమాచార శాఖ కమిషనర్లుగా బీసీలు అర్హులు కారా ?

## కోట్ల వాసుదేవ్ బిసి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 19 మే -** సమాచార శాఖ కమిషనర్లుగా నియమించిన అభ్యర్థులను పునః పరిశీలించాలని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి (బి ఆర్ పి ఎస్ ) అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన సమాచార శాఖ కమిషనర్ లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ ఆరోపించారు. ప్రభుత్వం నియమించిన సమాచార శాఖ ప్రధాన కమిషనర్ మరియు ఐదుగురు కమీషనర్లలో ఒక్క బీసీనీ కూడా నియమించక పోవడం బీసీలను అవమానపరచడమేనని అన్నారు. సమాచార శాఖ కమిషనర్లు పున సమీక్షించి బీసీలకు మూడు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల బీసీల సత్తా ఏంటో చూపిస్తాం అని హెచ్చరించారు

# రామంతపూర్ బైపాస్ రోడ్డులో బండారి రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** మేడ్చల్ నియోజకవర్గం నుండి విభజన తరువాత ఉప్పల్ నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులు దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి రామంతపూర్ బైపాస్ రోడ్డు ఉప్పల్ మెట్రో స్టేషన్ నుండి అలీకేఫ్ వరకు రాజి రెడ్డి చొరవతో రోడ్డు అభివృద్ధి జరిగింది.ఆ రోడ్డుకి బండారి రాజిరెడ్డి పేరు నామకరణం,ఆయన విగ్రహ ప్రతిష్ట కొరకై సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి కుమార్,ఉప్పల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,శ్రీనివాస్ యాదవ్,రామంతాపూర్ డివిజన్ ఇన్చార్జి తవీడబోయిన గిరిబాబు , మాజీ యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర వినోద్ ముదిరాజ్,స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు చేసిన బండారి రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటుచేసి రామంతపూర్ బైపాస్ రోడ్డుకు ఆయన నామకరణం చేయునట్లు వారు వెల్లడించారు.

# బిసి రోడ్డు పనులను పరిశీలించిన రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్- మే19:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ రోడా మేస్త్రి నగర్‌బిలో పాదయాత్ర చేసి కొత్తగా వేస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి బస్తీ వాసులు





# సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ సత్తార్ మృతి

■ సంతాపం తెలిపిన జర్నలిస్టు సంఘాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19:** సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ మాజీ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ సత్తార్ అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన వయసు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య,నలుగురు కుమారులు, ఒక కూతురు. హైదరాబాద్ లో దాదాపు 30 ఏళ్ళు వివిధ తెలుగు, ఉర్దూ పత్రికల్లో రిపోర్టర్ గా పని చేసిన అబ్దుల్ సత్తార్ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ కార్యవర్గ సభ్యుడుగా, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ డైరెక్టర్‌గా పని చేశారు. గత రెండేళ్లుగా పెరాలసిస్ తో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. రామంతాపూర్ లోని ఇందిరా నగర్‌లో నివాసం ఉంటున్న అబ్దుల్ సత్తార్ భౌతిక కాయానికి ఈ రోజు సాయంత్రం వారి ఆచారం ప్రకారం



రామంతాపూర్ మసీదులో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. 1995 నుంచి వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన అబ్దుల్ సత్తార్ అనారోగ్యంతో చనిపోవడం చాలా బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ పేర్కొన్నారు. అబ్దుల్ సత్తార్ మృతికి వారు సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అబ్దుల్ సత్తార్ మృతికి నవభూమి ఎడిటర్ అజీద్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# 52 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

- ■ నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు: కార్పొరేటర్ బన్నాల
- ■ అభివృద్ధిలో నంబర్వన్ చిల్కానగర్ డివిజన్
- ■ అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

**ఉప్పల్-నవభూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఈస్ట్ కళ్యాణపురి కాలనీలో సుమారు 52 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు,ఈ ఈ హరిలాల్ డి ఈ,ఏఈలతో కలిసి పర్యవేక్షించారు . అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న ప్రతి సిసి రోడ్ వద్ద కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు తరచూ పర్యవేక్షించాలని, సీసీ రోడ్ల లెవెల్స్ సరిగ్గా ఉండే విధంగా చూడాలని, అదేవిధంగా సీసీ రోడ్డు పూర్తయ్యేంతవరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు



తప్పవని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్,ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్,శ్యామ్,కాలనీ అధ్యక్షులు సతీష్,కాలనీ సభ్యులు రాజశేఖర్, రత్నకుమార్,భరత్ రెడ్డి, పాల్గొన్నారు

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయినుంచిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు.

# టెంపుల్ ఆఫ్ కూచిపూడి నాట్య వేదిక వారి అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగాయి

### ముఖ్య అతిథిగా నారోజు మోహన్ డైరక్టర్ ఆఫ్ స్వర్ణ భారతి కలనిలయం




**ఖైరతాబాద్ మే 19( నవభూమి ప్రతినిధి )**– టెంపుల్ ఆఫ్ కూచిపూడి నాట్య వేదిక వారి అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగాయి ముఖ్య అతిథిగా నారోజు మోహన్ డైరక్టర్ ఆఫ్ స్వర్ణ భారతి కాలనిలయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు నందు ఘనంగా జరిగాయి గురు శ్రీనయ (ఎం పి ఎ ) డైరక్టర్ ఆఫ్ టెంపుల్ ఆఫ్ కూచిపూడి పాల్గొన్నారు ఈ సందర్భంగా బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్ విన్నర్స్ కు ప్రదానం చేశారు అవార్డు గ్రహీతలు సైనిక, ఎం ఎన్ విశ్వ. నిహిర, మిర్యాల నరేష్ బెనీ , ఆధ్య, భాగీరథి. తండ్రి ఉదయ్ కిరణ్, వై సాయి మాధురి తండ్రి డి గణేష్ , ఆర్ పనిక నాయుడు ,షిగివ్య, తండ్రి శివ శంకర్ ,కొండపాల సముఖ్య,కమల చిహెచ్ ఆధ్య ,రెడ్డి తండ్రి సుధ రెడ్డి ,గుంజన్ స్వరూప్ ,తండ్రి శక్తి స్వరూప తదితరులు పాల్గొన్నా వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.తల్లిదండ్రులు ధన్యవాదములు తెలిపారు

# ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దు

### డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి



**మేడ్చల్– మే 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పూడూరు గ్రామంలోని ఆదర్శ రైతు సేవా సహకార సంఘాన్ని సోమవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోళ్లలో ఎలాంటి అవక తవకలు లేకుండా చూడాలని,అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఏఈఓ తేజస్విని రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి,వరద రెడ్డి, రామకృష్ణారెడ్డి,ప్రకాష్ రెడ్డి,రాజు గౌడ్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెగిపడిన 33/ 11 కె.వి విద్యుత్ లైన్

### గమనించని రైతు

### ద్విచక్రవాహంతో సహ కాలిపోయిన దుర్ఘటన

**సత్తుపల్లి, నవభూమి, మే 19 :** ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీగా ఈదురుగాలు వీచాయి. భారీ వర్షం కురిసింది ఈ కారణంగానే మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ లైన్ తీగ ఒకటి తెగి కింద పడింది. ఎప్పటిలాగే పొలంలో పనులకు వెళ్లిన ఒక రైతు తెగిపడిన విద్యుత్ లైన్ ను గమనించలేదు. ఆ వైర్ కు విద్యుత్ సరఫరా జరుగుతున్న కారణంగా ద్విచక్ర వాహనంపై వెళుతూ వైరుదాటగా ద్విచక్ర వాహనంతో సహా రైతు గుర్తుపట్టని రీతిలో కాలిపోయాడు. కొత్తూరు గ్రామానికి చెందిన పైడిమర్ల పెద్ద మురళిధర్ రెడ్డి( 59) సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంతో పొలంలోకి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

# చందానగర్ తపాలా కార్యాలయాన్ని మార్చాలి

- డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారికి వినతిపత్రం
- టెలికం అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి మే 19:** చందానగర్ తపాలా కార్యాలయాన్ని వినియోగదారులకు అనుకూలంగా మరో చోటికి మార్చాలని టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి కోరారు. చందానగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు గొల్లపల్లి రామిరెడ్డి తో కలిసి డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారి బి.అరుముగంకు వినతిపత్రం అందజేశారు. చందానగర్ పోస్ట్ ఆఫీసుకు సంబంధించిన సమస్యలు, వినియోగదారుల ఇబ్బందులను వివరించారు. ఈ నెల 15వ తేదీన శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి చందానగర్ పోస్ట్ ఆఫీసును సందర్శించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వివరించారు. చందానగర్ తపాల కార్యాలయానికి సంబంధించిన



సమస్యలను వివరిస్తూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాసిన లేఖను డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారి బి.అరుముగంను సోమవారం కలిసి అందచేశారు. చందానగర్ తపాలా కార్యాలయం మొదటి అంతస్తులో ఇరుకైన స్థలంలో ఉండడం వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వినియోగదారుల సౌకర్యార్థం మొదటి అంతస్తులో ఏర్పాటు చేయాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## ఆర్థిక సంవత్సరం 2025 (ఎఫ్ వై 25)ను

# ప్రోత్సాహకరంగా ముగించిన ఐస్ మేక్

- నాల్గవ త్రైమాసికం ( క్వ4)లో 64% పెరుగుదల, ఎఫ్ వై25లో ఆదాయం రూ. 480 కోట్లకు చేరుకుంది. చంద్రకాంత్ పటేల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్

**ఖైరతాబాద్ మే 19 (నవభూమి ప్రతినిధి)–** దాదాపు 50 కంటే ఎక్కువ వాణిజ్య మరియు పారిశ్రామిక శీతలీకరణ పరికరాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ : ఎన్ ఎస్ ఈ (. ఐస్ మేక్ ), మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి బలమైన ఆర్థిక ఫలితాలను నివేదించింది.మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి క్వ 4 ఎఫ్ వై. 25), కంపెనీ తమ కార్యకలాపాల నుండి రూ. 180.82 కోట్ల ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది . క్వ 4 ఎఫ్ వై. 140.14 కోట్ల నుండి సంవత్సరానికి 26.76% బలమైన పెరుగుదలను సూచిస్తుంది. ఇది గత త్రైమాసికం తో పోలిస్తే ఈ త్రైమాసికం లో 29.02% వృద్ధి నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఎబిట్డా రూ. 21.85 కోట్లుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో అది రూ. 20.93 కోట్లు.అయితే, అధిక ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఎబిట్డ మార్జిన్ 14.93% నుండి 12.08%కి తగ్గింది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం (.పాట్ ) రూ. 11.66 కోట్లు గా నిలిచింది. మార్చి 31, 2025 . ఎఫ్ వై 25)తో ముగిసిన పూర్తి




ఆర్థిక సంవత్సరానికి, ఐస్ మేక్ రూ. 480.42 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని సాధించింది, ఇయర్ ఆన్ ఇయర్ 26.76% పెరుగుదల నమోదు చేసింది. డైరెక్టర్ల బోర్డు ఈక్విటీ షేరుకు రూ. 2.25 తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. ఇది రాబోయే ఏజిఎంలో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. ఎఫ్ వై 2025లో మేము బలమైన ఆదాయ వృద్ధిని సాధించి దాదాపు రూ. 480 కోట్లకు చేరుకున్నప్పటికీ,. ఎఫ్ వై 25 మొదటి 9 నెలల్లో కొన్ని ఉత్పత్తి ఆర్డర్ నిర్వహణలో ఆలస్యం కారణంగా మేము మా అంతర్గత మైలురాయి రూ. 500 కోట్లను చేరుకోలేకపోయాము . ఇప్పటికే లెక్కించబడిన ఇన్‌పుట్ ఖర్చులు వంటివి లాభదాయకతను ప్రభావితం చేశాయి. ఈ ఎదురుదెబ్బలు ఉన్నప్పటికీ, మా కార్యకలాపాలు స్థిరంగా ఉన్నాయి. తుది డివిడెండ్ , దీర్ఘకాలిక వాటాదారుల విలువ మరియు స్థిరమైన వృద్ధికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. "అని చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంద్రకాంత్ పటేల్ అన్నారు

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– మే 19:(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ, విప్ కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.



తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని ప్రపంచానికి చాటిన మహా యోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి,సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, నదీమ్ రాయ్, మోహన్ రెడ్డి, బాల మల్లేష్, విజయ్ హరీష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ చైర్మన్ అన్నోజు భానురి కృష్ణమాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ, మైసమ్మ తల్లిని దర్శించుకున్న, కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్-మే 19:(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ మునిసిపల్ పరిధిలోని పూడూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ, మైసమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా కాంగ్రెస్ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, ఎ బ్లాక్ మాజీ అధ్యక్షుడు పోచియ్య, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు మేడ్చల్‌రెడ్డి, కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మునీరాబాద్ గ్రామ అధ్యక్షులు బల్‌రాంరెడ్డి, సుతారిగూడ వెంకటేష్, మాజీ వార్డు సభ్యుడు కృష్ణయాదవ్, ప్రభు ముధిరాజ్, సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రంజిత్ ముదిరాజ్, శశిధర్‌రెడ్డి, సాయి, బ్రహ్మావర్ధన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్యను కలిసిన గోసేవాసమితి చైర్మన్ నల్లా కరుణాకర్ రెడ్డి



హైదరాబాద్ - మే 19:(నవభూమి ప్రతినిధి) స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య ను గోసేవా సమితి చైర్మన్ నల్లా కరుణాకర్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ నరేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా లో తాగునీటి సమస్య తదితర సమస్య లను చర్చించారు

# హైదరనగర్ డైమండ్ హిల్స్‌లో ప్లాట్లను కాపాడిన హైడ్రా యంత్రాంగం

- థాంక్స్ హైడ్రా థాంక్స్ సీఎం రేవంత్ రెడ్డి అనే ప్లే కార్డులతో కాలనీవాసుల హర్షం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై వెల్లు వెత్తుతున్న ప్రశంసలు




**కూకట్‌పల్లి, మే19, (నవభూమి ప్రతినిధి) :** హైదరనగర్ సర్వే నంబరు 145లోని తొమ్మిది ఎకరాల భూమిపై 2000లో 'డైమండ్ హిల్స్' పేరిట లేఔట్ వేసారు. 79 ప్లాట్లతో ఉన్న ఈ లేఔట్‌కు అప్పటి హుడా (ప్రస్తుతం హెచ్ఎండీఏ) నుంచి అనుమతి కూడా లభించింది. అయితే, 2007లో డా. ఎన్.ఎస్.డి. ప్రసాద్ అనే వ్యక్తి అన్‌రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ డీడ్ ఆధారంగా రంగంలోకి రావడంతో అక్రమాల పర్వం ప్రారంభమైంది. ఈ క్రమంలో ప్లాట్ యజమానులను పార్టీ చేయకుండా కోర్టులో కేసు వేసి ఎక్స్‌పార్టీ డిక్రీ తీసుకున్న డా. ప్రసాద్, బైలీఫ్ ఆర్డర్ ద్వారా లేఔట్ ప్రదేశాన్ని వ్యవసాయ భూమిగా చూపిస్తూ సుమారు 7 ఎకరాల భూమిని ఆక్రమించాడు. స్విమ్మింగ్‌పూల్, రహదారులు, పార్కులు, ప్లాట్ల హద్దులు అన్నీ ధ్వంసం చేసి అక్రమ కట్టడాలు ఏర్పాటు చేశాడు. ఈ విషయాన్ని హైడ్రాకు ఫిర్యాదు చేసిన బాధితులు, 9.9.2024న హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ.. ఇప్పటిదాకా ఖాళీ చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా



వివాదంలో ఉన్న భూమిని వివిధ సంస్థలకు పార్కింగ్ కోసం అద్దెకు ఇచ్చి నెలకు రూ. 50 లక్షల వరకు పొందుతున్నాడన్నారు. చివరకు మిగతా 2 ఎకరాల్లో ఉన్న ప్లాట్లను కూడా యాక్సెస్ చేయకుండా ఫెన్సింగ్ వేశాడని బాధితులు వాపోయారు.

**హైడ్రా తక్షణ చర్య-** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్, సంబంధిత శాఖలతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. అనంతరం రెండు పక్షాలను కార్యాలయానికి పిలిచి విచారణ చేపట్టారు. కోర్టు ఉత్తర్వులు, పత్రాలను పరిశీలించిన తర్వాత, సోమవారం ఉదయం హైడ్రా సిబ్బంది అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ స్థలాన్ని హైడ్రా కాపాడింది" అనే బోర్డును అక్కడ ఏర్పాటు చేశారు.

**ప్రభుత్వంపై నమ్మకానికి నాంది**

తదుపరి స్పందనలో, కాలనీవాసులు 'థాంక్స్ హైడ్రా' 'థాంక్స్ సీఎం రేవంత్ రెడ్డి' అనే ప్లే కార్డులతో హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా %-% ప్రజల హక్కుల పక్షం! అనే నినాదాలతో హైడ్రా చర్యలపై ప్రజల్లో విశ్వాసాన్ని ప్రతిబింబించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో ప్రజల పక్షంలో నిలిచిన అధికార యంత్రాంగంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజా సంకల్పానికి హైడ్రా చర్యలు నిదర్శనం**

ఇటీవల పాలనపై వస్తున్న విమర్శల నడుమ, ఈ ఘటన ప్రభుత్వానికి పాజిటివ్ మలుపుగా మారింది. ఒకే వారం వ్యవధిలో సమస్య పరిష్కారం కావడంతో, హైడ్రాతోపాటు ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 'బాధితుల పక్షాన నిలబడటమే ప్రజాస్వామ్య సంకల్పం' అని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి.

# ఆభరణాల కోసమే మహిళా హత్య: డీసీపీ కోటిరెడ్డి

**మేడ్చల్: మే 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి లో ఈనెల 16న జరిగిన హత్య ఘటనను మేడ్చల్ పోలీసులు చేదించారు. ఘటన వివరాలను డీసీపీ కోటిరెడ్డి మీడియాకు వివరించారు. దిల్ సుక్ నగర్ కు చెందిన కటికే రాకేష్ అనే 24 సంవత్సరాల యువకుడు మృతురాలు లక్ష్మీ ఒంటి పైన ఉన్న ఆభరణాల కోసం ఈ ఘాతకానికి పాల్పడ్డాడని డిసిపి తెలిపారు. మృతురాలు లక్ష్మి అత్వెల్లి లో గత ఆరు నెలల నుండి ఓ రేకుల రూమ్ లో కిరాయికి ఉంటూ ఓ వైన్స్ లో పనిచేస్తుందని తెలిపారు. నిందితుడు కటికే రాకేష్ తన తల్లితో కలిసి కిష్టాపూర్ లోని ఓ వైన్స్‌లో మద్యం సేవించారు. ఆ సమయంలో వైన్ షాపులో బంగారం ధరించి ఉన్న లక్ష్మీని చూసి బంగారం దోచుకోవడానికి పథకం వేశాడు. ముగ్గురు కలిసి కిష్టాపూర్ లో కల్లు తాగారు. తరువాత నిందితుడి తల్లిని దిల్ సుక్ నగర్‌కు పంపించారు. అనంతరం అత్వెల్లి లోని ఆమె అద్దె గదిలో నిందితుడు లక్ష్మీని మరింత కల్లు తాగుమని బలవంతం చేశాడని తెలిపారు. ఆమె నిద్రలోకి జారుకున్న తర్వాత ఆమె ఆభరణాలను దొంగలించడానికి ప్రయత్నించాడని, ఆమె ప్రతిఘటించడంతో వంట గదిలో ఉన్న కత్తితో ఆమె గొంతు కోసి హత్య చేశాడని డీసీపీ కోటిరెడ్డి పేర్కొన్నారు. ఆభరణాలను తొలగించడానికి ఆమె ముక్కు చెవి పోగుల కోసం చెవిని కత్తిరించి మృతదేహానికి నిప్పంటిచ్చి ఇంటికి



తాళం వేసి ఆభరణాలతో పారిపోయాడని డిసిపి తెలిపారు. క్లూస్ టీం, సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా నిందితుడిని అదుపులోకి తీసుకొని బంగారు చెవి పోగులు, ముక్కుపుడకలు, వెండి కడియాలు, వెండి బ్రాస్లెట్ , వెండి ఉంగరం, నగదు రూ. 3500 లను స్వాధీనం చేసుకుందామని డిసిపి కోటిరెడ్డి తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఎసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు

# కారేపల్లిలో ఘనంగా సుందరయ్య వర్ధంతి

**కారేపల్లి, నవభూమి ,మే19 :** నిరాడంభరతకు నిలువుదట్టం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన బాటలో ప్రయనిస్తామని నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించి చూపిన నిరాంబర జీవి అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బాంచన్ దొర అన్న బక్కోడి చేత బందుకులు పట్టించి భూస్వాములు, రజాకార్లు, నిజాం సైన్యాన్ని పరిగెత్తించిన విప్లవ యోధుడు అని అన్నారు. భవిష్యత్తు తరాలకు మానవ, రాజకీయ విలువలను పోగేసిన విజ్ఞాన ఘని సుందరయ్య అని, ఆయన ఆశయ సాధన కోసం పాటుపడడమే పుచ్చలపల్లి సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, వైరా డివిజన్ కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి, పార్టీ శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ, నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, లాలు, చల్లా మల్లమ్మ, శ్రీను, రాచర్ల రణధీర్, శ్రీకాంత్, మున్నా, కరపటి అరుణ పాల్గొన్నారు

# నీలోఫర్ హాస్పిటల్‌లో రక్త హీనత తెలుసుకునేందుకు యాప్







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19:** నీలోఫర్ ఆస్పత్రిలో ఏఐ బేస్డ్ డిజిటల్ ఆప్ ద్వారా రక్తహీనత ఎంత ఉన్నదో తెలుసుకునే పద్ధతిని ప్రవేశపెట్టారు , ఈ రకంగా పెద్దవాళ్లు ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయిన క్విక్ వైటల్స్ అనే ఆప్ ద్వారా పది రకాలు అయిన పరీక్షలు అందుబాటులో ఉన్నవి ఇదే పరీక్షలు చిన్న పిల్లల్లో కూడా చూసి వాటినే రియల్ టైం బ్లడ్ పరీక్షలు తోటి కంపేర్ చేసి ఎంత సెన్సిటివిటీ ఉంది ఎంత స్పెసిఫిసిటి ఉంది అని పరీక్షించడానికి ఈరోజు ఆ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది ఒకవేళ ఈ ప్రక్రియ ద్వారా మనము సక్సెస్ అయితే ఒక్క నిమిషంలోనే ఆ మనిషికి ఎంత రక్తహీనత ఉన్నది ఆక్సిన్స్ ఆక్సిరేషన్ ఎంత ఉన్నది, హార్ట్ రేట్ ఎంత ఉన్నది బ్లడ్ ప్రెజర్ ఎంత ఉన్నది ఊపిరి ఎన్నిసార్లు తీసుకుంటున్నాడు నిమిషానికి స్ట్రెస్ లెవెల్స్ ఎట్లా ఉన్నాయి, ప్రయోగాత్మకంగా డయాబెటిస్ గురించి తెలుసుకుని ఈ పరీక్ష కూడా వస్తది ఇవన్నీ పరీక్షలు కూడా కేవలం 45 సెకండ్ల నుంచి 60 సెకండ్లు ఒక ఫోన్లోకి చూడటం వలన ఈ పరీక్ష రిజల్ట్స్ వస్తాయి అని నీలోఫర్ ఆసుపత్రి సూపరిండెంట్ అన్నారు

# రామాలయం ప్రతిష్ఠాపన,బొడ్రాయి కార్యక్రమానికి టిఎన్ఆర్ ట్రస్ట్ లక్ష రూపాయలు విరాళం

**ములకలపల్లి మే 19 నవభూమి:** ములకలపల్లి మండలం పరిధిలో నర్సాపురం గ్రామంలో కోదండ రామాలయ ప్రతిష్ట, బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్ట ఈ నెల 29 నుడి 31 తారీకు వరకు జరిగే కార్యక్రమానికి తాండ్ర నారాయణరావు ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది. లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందజేసిన వారిలో ట్రస్ట్ సభ్యులు నరటి ప్రసాద్, కోడుమూరు పుల్లారావు, డాక్టర్ గోపి, తాండ్ర బుచ్చిబాబు, ఇనుగంటి రాము, గోపాల్, పువ్వాలా లలితారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టిఎన్ఆర్ ట్రస్ట్ వారికి మరియు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# స్వ గ్రామమైన కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19:** ముఖ్యమంత్రికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం, రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి తనాసరి అనసూయ (సీతక్క), ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్ బాబు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎమ్మెల్సీ లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు









# భౌరంఫేట్ సర్వే నెంబర్ 166ను భూపతిలో చేర్చాలి

**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో బౌరంపేట్ 166 సర్వే నెంబర్ లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్లైన్ లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని ప్రజావాణి లోఫిర్యాదురైతులు మాట్లాడుతూ మా నిధులు మా నీళ్లు మా భూములు మాకే అని పోరాడి సాధించుకున్న తెలంగాణలోతెలంగాణ వచ్చినంకనే మా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతుల లావన్ పట్టా భూమి తెలంగాణ రాక ముందు 2014 వరకు రైతులకు హక్కులు ఉండి తరువాత 2015 రైతుల హక్కులు తొలగించడం చాలా బాధాకరం నాడు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ, నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేయడం జరిగింది గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినాము ధరణిలో చేర్చి లావణ్య పట్టా పాసుబుక్కుల వస్తే రైతు బంధు,రైతు రుణాలు, కనీసం రైతు చనిపోతే రైతు భీమా ఐన వస్తుంది అని ఎన్నో ఆశలతో ఎప్పుడు వెళ్లిన వారం పది రోజులు పని అయిపోతుంది అని చెప్పి కాలయాపన చేసి మాకు అన్యాయం చేశారని అధికారుల వద్ద తీవ్ర మనోవేదన చెందిన రైతులు అధికారులు స్పందిస్తూ మీ మండలం లో మీ గ్రామం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తాము అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉంది మీ సమస్య కు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మారడం పథకాలు మారడం ధరణి తీసేసి భూ భారతి ఏర్పాటు చేయడం



ఎంత వరకు రైతులకు ప్రయోజనం ఉంటుందో చూడాలి దీని వలన ఇప్పుడైనా మా రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ బీజేపీ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,అరుణ్ రావ్,శ్రీనివాస్ రెడ్డి, రాము,ఎన్ శ్రీపాల్ రెడ్డి, రైతులు వై శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము, ఎం జీతయ్య, బాలాగారి బలరాం,కొమ్ము వీరయ్య సిహెచ్ జీతయ్య, దుర్గేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కుల పంపిణీ

## ■ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండంశ్రీనివాస్కురూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..
ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతసిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు.. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు..సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా ప్రాంగణాలతో క్రీడలకు తోడ్పాటు : బ్యాట్ బాక్స్ నెట్స్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధి వివేకానంద్ కాలనీలో సుబ్బారావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బ్యాట్ బాక్స్ నెట్స్" బాక్స్ క్రికెట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం పెంపొందుతుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధునాతన సౌకర్యాలతో బాక్స్ క్రికెట్ మైదానం ఏర్పాటు ద్వారా క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమీప కాలనీవాసులు ఈ బాక్స్ క్రికెట్ నుసద్వినియోగంచేసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, నాగేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, విజయ్ హరీష్, రాముడు యాదవ్ , నిర్వాహకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# గుజరాత్ ట్రాఫిక్ జేసీసీ భూపాల్ చేతుల మీదుగా చనిపోయిన హోంగార్డు సింహాచలానికి చేతులమీదుగా రు.6,28,000 చెక్కు అందజేత



**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిష నర్ గజరాజ్ భూపాల్ చేతుల మీదుగా రూ.6,28,000 లు చెక్కు రూపములో రోడ్డు ప్రమాదములో చనిపోయిన హోంగార్డ్ సింహాచలం 1093 మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారి కుటుంబానికి చెక్కు ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమములో గౌరవ నీయులు ట్రాఫిక్ బాలానగర్ మేడ్చల్ జోన్గుణ శేఖర్ కూకట్పల్లి ట్రాఫిక్ డివి జన్ వెంకటయ్య మియాపూర్ ట్రాఫిక్ ప్రశాంత్ పాల్గొన్నారు. హోంగార్డ్ సింహచలం ఇద్దరు ఆడపిల్లలు భవిషత్తు దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి హోంగార్డ్ ఆఫీసర్స్ నుండి డీసీపీ సారు వరకు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది... సహాయం చేసిన ప్రతి ఒక్క ఆఫీసర్స్ కు సైబరాబాద్ హోంగార్డ్ అందరి తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించిన మిస్ వరల్డ్ కాంటెస్టర్లు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 19::** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, మహిళలు పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉప యోగిస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులుతదితర అంశాలపై తెలంగాణా పోలీస్ శాఖ చేపట్టిన పటిష్టమైన చర్యలపట్ల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణకై తెలంగాణా పోలీస్ చేపట్టిన చర్యలకు తమ సంపూర్ణ మద్దతు తెలియ చేస్తూ పోస్టర్లపై సంతకాలు చేసి పలు మెసేజ్ లను కూడా రాసారు. 107 దేశాల మిస్ వరల్డ్ కాంటెస్టర్లు నేడు బంజారా హిల్స్ లోని తెలంగాణా ఇంటిగ్రేటెడ్ కమండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి, రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విధానాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. బంజారాహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ లకు పోలీస్ అశ్విక దళం, పైపు బ్యాండ్, మోటర్ సైకిల్ రైడర్స్, స్నిప్పర్ డాగ్ స్క్వాడ్లతో పోలీస్ శాఖ స్వాగతం పలికింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో ఈ కాంటెస్టర్లకు పోలీస్ శాఖ అమలు చేతున్న పలు విధానాలు, అవి పనిచేసే విధానంపై ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్టమైన విధానాలవల్ల రాష్ట్రంలో 17 శాతం నేరాలు తగ్గాయని, వివిధ అంశాలలో తెలంగాణా పోలీస్ కు అంతర్జాతీయ అవార్డులు కూడా లభించాయని వివరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్ల సేవలను ట్రాఫిక్ విభాగం లో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. మొత్తం ప్రపంచానికే సవాలుగా మారిన సైబర్ నేరాల నియంత్రణలో అత్యంత ఆధునిక టెక్నాలజీ ని వాడుతున్నామని, లక్షల సంఖ్యలో ఏర్పాటు చేసిన సీసీ టీవీల వల్ల, రాష్ట్రంలో ఎక్కడ నేరం జరిగినా వెంటనే తగు చర్యలను చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సెఫిటీ టూరిజంలో తెలంగాణా అత్యంత సురక్షితమైనది , ఇందుకు తెలంగాణా పోలీస్ చేపట్టిన పటిష్టమైన చర్యలే కారణమని వివరించారు. దీని అనంతరం, తెలంగాణా పండగలు, సంస్కృతీ, సంప్రదాయాలను కళ్ళ ముందించేలా శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. ఈ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళం లను కాంటెస్టర్లు ఆసక్తిగా పరిశీలించారు. సెల్ఫీలను దిగారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నిరంతరం పరిశీలించే అత్యాధునిక కమాండ్ కంట్రోల్ గదిలో ఏర్పాటు చేసిన ఆధినిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, సర్వేలెన్స్ ఫీడ్ లు, తక్షణమే స్పందించే వ్యవస్థను మిస్ వరల్డ్ కాంటెస్టర్లు స్వయంగా పరిశీలించారు. జీవక్న ప్రమాణాలు పెంపొందించడం, సురక్షిత టూరిజంకు, రాష్ట్ర అభివృద్ధికి భద్రతా చర్యలు ఎంతటి కీలక పాత్ర వహిస్తాయో తెలంగాణా పోలీస్ ను ఉదాహరణ చెప్పవచ్చని మిస్ వరల్డ్ కాంటెస్టర్లు అభిప్రాయం వ్యక్తం చేసారు. అనంతరం, మరే రాష్ట్రంలో లేని విధంగా, ట్రాఫిక్ నియంత్రణా చర్యలకు సేవలందిస్తున్న ట్రాన్స్ జెండర్లతో కలసి మిస్ వరల్డ్ కాంటెస్టర్లు ఫోటో దిగారు,




































# నాపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారు

## ■ కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, మే19, (నవభూమి ప్రతినిధి) :** నాకు వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు ప్రచారం అవుతున్న నేపథ్యంలో, ప్రజలకు నిజం తెలియజేయాల్సిన బాధ్యతతో ఈ విషయం చెబుతున్నట్లు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తెలిపారు. మురళీమోహన్ అనే బిల్డర్, నా మీద తప్పుడు ఆరోపణలు మోపుతూ, మా అక్క పై కూడా అన్యాయంగా అభియోగాలు మోపుతున్నారని అన్నారు. ఈ వ్యవహారం రాజకీయ కక్షతో చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాగా నిజంగా జరిగిన విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మా అక్క కు సంబంధించిన భూమి రెండు ఎకరాలు అవుట్‌రైట్‌గా తీసుకుని, మిగిలిన భాగాన్ని డెవలప్మెంట్ చేయడంపై మురళీమోహన్‌తో మాట్లాడుకున్నామన్నారు. కానీ, ఆయన డెవలప్మెంట్ ఒప్పందాన్ని తన భాగస్వామి పేరుతో చేసి, మా అక్క కు 60 లక్షల చెక్కు ఇచ్చాడని తెలిపాడు. అది వాడుకోవటానికి అవకాశం లేని చెక్కు అన్నారు. అంతేకాకుండా తనకు ఇచ్చిన కోటి రూపాయల చెక్కు ఇవ్వగా.అది కూడా బౌన్స్ అయ్యిందన్నారు. నెల రోజుల పాటు స్పందన లేకపోవడంతో, నేను చట్టపరంగా చెక్ బౌన్స్ కేసు వేశానని తెలిపారు. ఆ కేసుకు సంబంధించిన వివరాలు, ఒప్పందాల కాపీలు, చెక్కుల సమాచారం, మరియు నేను పంపిన నోటీసులు అన్నీ రికార్డు పరంగా ఉన్నాయన్నారు. ఆయన ఈ వ్యవహారాల నుంచి తప్పించుకునేందుకు, కొందరితో కలిసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇవి ఇప్పుడు బయటపడుతున్న నాణానికి ఒకవైపు మాత్రమే అన్నారు. ఇంకొన్ని రోజుల్లో ఈ నాటకానికి రెండో వైపూ కూడా బయటపడుతుందన్నారు. అప్పటివరకు ప్రజలు వాస్తవాలను తెలుసుకొని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు

## శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం

### పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- మే 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి గారు పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు .ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె. శేఖర్,జనరల్ సెక్రటరీ కే. సంతోష్ చారీ, జయగోపాల్ చారీ, జె. శ్రీనివాస్ చారీ,బి. శ్రీనివాస్ చారీ, బి. బాల్ చారీ, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ నాయకులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాజు చారి మరియు తదితరులు పాల్గొన్నారు

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదం.. అధికారులు ఏం తేల్చారంటే

**హైదరాబాద్: మే 19:(నవభూమి ప్రతినిధి)** పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో మే18వ తేదీ తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 17మంది మృతిచెందగా పలువురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి గల కారణాలను అధికారులు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదానికి ఏసీ కంప్రెషర్ పేలుడే కారణమని ఫైర్ అధికారులు తేల్చారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఏసీలోని కంప్రెషర్లు పేలిపోవడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. కొన్ని రోజులుగా నిరంతరాయంగా ఏసీలను నడుపుతుండటంతో ఈ ఘటన చోటుచేసుకుందని అన్నారు. కంప్రెషర్ పేలి పక్కనే ఉన్న ఎలక్ట్రికల్ మీటర్లకు మంటలు వ్యాపించాయని గుర్తించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న పలు ఏసీల్లో ప్రమాదం జరగడంతో భారీగా పొగ అలుముకుందని చెప్పారు. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోకి దట్టంగా పొగ వ్యాపించిందని అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లేందుకు యత్నించారు. టెర్రస్ నుంచి బయటకు రాలేక కుటుంబసభ్యులు మళ్లీ కిందకు వచ్చారు. మెట్ల మార్గంలో మంటలు భారీగా ఎగసిపడటంతో లోపలే కుటుంబ సభ్యులు ఉండిపోయారు. ఫైర్ సిబ్బంది వచ్చే సరికే అపస్మారక స్థితిలోకి కుటుంబసభ్యులు వెళ్లిపోయారు.

**గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై హెచ్ఆర్సీ సీరియస్**

గుల్జార్ హౌస్ వద్ద జరిగిన భారీ అగ్నిప్రమాదంపై హెచ్ఆర్సీ సీరియస్ అయింది. ఈ ప్రమాద ఘటనపై సుమోటోగా కేసు విచారణకు హెచ్ఆర్సీ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆదేశించారు. భవన భద్రత, విద్యుత్ నిర్వహణ, అగ్నిప్రమాద నివారణ పరమైన నిబంధనలు పాటించలేదని మీడియాలో వచ్చిన కథనాలపై హెచ్ఆర్సీ కమిషన్ స్పందించింది. ఈ ఘటనలో 17 మంది దుర్మరణం చెందడానికి గల కారణాలపై జూన్ 30వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి , హైదరాబాద్ పోలీస్ కమిషనర్ , అగ్నిమాపక శాఖ డీజీ , టీఎస్-ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్లకు హెచ్ఆర్సీ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.




## అందరికీ ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య

**ఘట్కేసర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** ఆదర్శనేత,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య అందరికిఆదర్శ ప్రాయుడనిసీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య సీపీఎం మండల కార్యదర్శిఎన్ సబిత అన్నారు సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఘట్ కేసర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని




కొనియాడారు. సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక,రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కడమంచి యాదగిరి గుర్రం నాగమణి బి సునీత దేవి పల్లెర్ల కిష్టమ్మ రేణుక కవిత రుస్నా దేవి నాగేష్ సంజన తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి

- భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత
- అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** మహా మనిషి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా అంబేద్కర్ ఎస్సీ కాలనీ సెంటర్లో ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూకామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అమరజీవి,ధన్యజీవి అని కొనియాడారు. చిన్నతనం నుంచి సేవా తత్పరత, కులమతాలకు అతీతంగా మనుషులందరూ సమానమే అని గ్రహించి పీడిత తాడిత ప్రజానీకానికి అండగా నిలబడిన మహా మనిషి సుందరయ్య అన్నారు. పేరులోని రెడ్డి అనే అగ్రకులాన్ని సూచించే పదాన్ని తొలగిం చి అందరివాడు సుందరయ్యగా గుర్తింపు పొందారన్నారు. విద్యార్థి దశ నుంచే భారత స్వాతంత్ర సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు అని అన్నారు. ఆర్థిక సమానతలు లేని సమాజం కోసం కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి అనేక పోరాటాలు నిర్వహించి పీడిత, తాడిత ప్రజానీకం యొక్క విముక్తి కోసం



అహర్నిశలు పోరాడారన్నారు. భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో కామ్రేడ్ సుందరయ్య లాంటి నాయకత్వం అవసరం ఎంతో ఉందన్నారు. సుందరయ్య గారి విప్లవపథం మార్గదర్శకంగా అందరూ విప్లవస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదే ఆయనకి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా నాయకులు ఎన్ యాదయ్య, కే ఆంజనేయులు, టి. రాంబాబు, కే వెంకటయ్య, బి రాజు, కే దశరథ్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎం నరసింహ, ఎన్.దుర్గయ్య, కే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం సంబంధిత అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు**

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో నివసిస్తున్న తోట భార్గవి తమ సర్వేనెంబర్ 114/4/3/2 లో 0.38 గుంటల పొలం తన తల్లి నుండి సంక్రమించినదని,సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉన్నదని,అయినప్పటికీ తన యొక్క సోదరులు పొలం సాగు చేసుకునేకుండా అడ్డుపడుతున్నారని కావున తగున చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం శంద్రుగొండ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.. పినపాక మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చోప్పాలా,నర్సాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున చోప్పాల నుండి నరసాపురం వరకు, నరసాపురం నుండి ఎస్సీ కాలనీ పెద్దవాగు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఈ ఈ కి ఎండార్స్ చేయడం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన నోముల లక్ష్మి మాది నిరుపేద కుటుంబమని 2024 సంవత్సరంలో సంభవించిన గోదావరి భారీ వరదల కారణంగా మా ఇంటి నిర్మాణం పూర్తిగా కొట్టుకపోయినదని ప్రభుత్వం వారు నష్టపరిహారం కూడా అందించినారని అప్పటినుండి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నామని మళ్లీ వరదలు వచ్చినప్పుడు ఆ గుడిసె కూడా పూర్తిగా కొట్టుకుపోయి నిరాశ్రయులైనమని మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్యల నిమిత్తం అశ్వాపురం ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు

# ఓఎంసీ కేసు, సీబీఐ కోర్టు తీర్పుపై హైకోర్టులో సవాల్




**హైదరాబాద్, మే 19, (నవభూమి ప్రతినిధి) :** ఓబులాపురం మైనింగ్ కేసులో నిందితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. ఇప్పటికే ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి  సీబీఐ కోర్టు ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. సీబీఐ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ బెయిల్ మంజూరు చేయాలని నిందితులు హైకోర్టును కోరారు. నిందితులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ఈ నెల 21న హైకోర్టు విచారించనుంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఓబులాపురం మైనింగ్ కేసులో ఇటీవల సీబీఐ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దాదాపు 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ తర్వాత ఓఎంసీ కేసులో ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చుతూ శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో ఏ1 శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, ఏ3 వీ.డీ రాజగోపాల్, ఏ4 ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీ ఖాన్‌లకు కోర్టు శిక్షను ఖరారు చేసింది. వీరందరికీ ఏడేళ్ల పాటు శిక్షను విధించింది న్యాయస్థానం. అలాగే ఓఎంసీ కేసులో మాజీ మంత్రి సబిత, ఐఏఎస్ కృపానందలకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలను లేనందున వారిని నిర్దోషులుగా తేల్చింది న్యాయస్థానం. కాగా.. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009, డిసెంబర్ 7న కేసు నమోదు చేసిన సీబీఐ.. 2011లో మొదటి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో ఐపీసీ 120బి రెడ్ విత్ 420, 409, 468, 471లతో పాటు కొంతమందిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13 (2) రెడ్ విత్ 13 (1)(డి)కింద సీబీఐ అధికారులు అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో దాదాపు 219 మంది సాక్షులను సీబీఐ విచారించింది. అలాగే డాక్యుమెంట్ ఎవిడేషన్ కింద 3337 డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించింది. వీటిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం వారికి ఏడేళ్ల పాటు శిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది.

# రేవంత్ ప్రభుత్వం, అందాల పోటీతో పాటు అగ్నిప్రమాదాలపైనా ఫోకస్ పెట్టాలి

**హైదరాబాద్: మే 19:(నవభూమి ప్రతినిధి)** పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో మే 18వ తేదీ తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతిచెందారు. ఈ ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ(సోమవారం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాద మృతుల కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. 17 మంది మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వం అందాల పోటీల మీదే కాదు.. అగ్నిప్రమాదాల మీద కూడా ఫోకస్ పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. అగ్నిప్రమాదంలో మరో ప్రాణం పోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాను ఈ ఘటన గురించి రాజకీయంగా మాట్లాడటానికి ఇక్కడకు రాలేదని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం ఇవ్వడం కాదని.. ప్రజల ప్రాణాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. బాధిత కుటుంబాలకు రేవంత్ ప్రభుత్వం రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే హోం మినిస్టర్‌గా ఉన్నారని.. ఆ ఘటన స్థలానికి వచ్చి ఉంటే అధికారులు ఇంకా బాగా పనిచేసేవారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. వేసవి నేపథ్యంలో అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్లు సకాలంలో వచ్చాయి కానీ వాటర్ లేదని బాధితులు చెబుతున్నారని అన్నారు. సిబ్బందికి సరైన మాస్కులు కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు

# కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ పని చేస్తుంది

- రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం
- రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోహిర్ లింగారెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక




**కూకట్‌పల్లి, మే 19, (నవభూమి ప్రతినిధి) :** కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం తెలిపారు.సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోహిర్ లింగారెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటం చేయాలనీ సూచించారు. ఐఎన్టియుసి ఫెడరేషన్ నాయకులూ కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి యోగక్షేమాలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంస్థలలో,ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నకార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తీసుకొనిరావాలని కోరారు. ఫెడరేషన్ నూతన కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన లింగారెడ్డిని ఆయన శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కార్మికుల హక్కులకై శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన పై నమ్మకంతో ఇంతటి గురుతర భాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా, రాష్ట్ర నాయకులూ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను ఆదుకుంటుంది

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- తెలంగాణ ఉద్యమంలో కళాకారులదే కీలక పాత్ర
- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగింది
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు





**కుత్బుల్లాపూర్ - మే 19:(నవభూమి ప్రతినిధి)** గజ్జి కట్టి ఆడిన గతికి లేని వాళ్ళమే - బాగోతాలేసిన బతుకు దెరువు లేనివాళ్ళమే, అంటూ నిరుద్యోగ కళాకారులు తమ బాధలను పాట రూపంలో వెలిబుచ్చారు, లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్టలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన  రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ  తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర  క్రియాశీలకమైనదని  తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన వారి బతుకులు ఇంకా వెలుగు రాలేదని త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి  ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా బీసీలే వెనుకబడి ఉన్నారని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, త్వరలో ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ తీసుకొని నిరుద్యోగుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, ప్రముఖ సంఘ సేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్మించబోయే రికార్డింగ్ స్టూడియోలో నిరుద్యోగ కళాకారులకు ఉచితంగా రికార్డింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నానని, భవిష్యత్తులో సినిమా అవకాశాలు చూపిస్తానని ఆయన అన్నారు, ఏపూరి సోమన్న మాట్లాడుతూ భవిష్యత్తు  ఉద్యమంలో తాను  అడుగులో అడిగై ఉంటానని హామీ ఇచ్చారు,సభలో ముందుగా రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కళ్ళ ముందు చూపించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,శ్రీనివాస్ గౌడ్ అన్నలను సీఎం అప్పాయింట్మెంట్ ఇచ్చేలా మీరు కృషి చేయాలని వారిని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమ  నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.  ఈ కార్యక్రమానికి మీసాల గణేష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనుమోజ్ వెంకటేష్ , నగరగంటి కిరణ్ యాక్షన్ టీం సభ్యులు గజ్వేల్ ప్రతాప్, జువ్వాడి ప్రవీణ్, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి,సలీం, రమేష్, నర్మదా, రమా, మట్టెడ కవిత, కరుణాకర్,శివశంకర్, హరికృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 33 జిల్లాలకు సంబంధించినటువంటి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనర్హం

# న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం

**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం అకాల మరణం పొందారని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని



తెలియజేస్తున్నాను" అని అన్నారు.





# ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం

## ప్రారంభ బహిరంగ సభ

- అచ్చంపేట నియోజకవర్గములో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్
- నినాదాలను చట్టాలుగా తీసుకువస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక మాట అన్నా, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై చేసింది గా భావిస్తాం
- గిరిజన యువతకు జూన్ రెండున 1,000 కోట్లు
- నల్లమల డిక్లరేషన్ తూచా తప్పకుండా పాటిస్తాం
- ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడండి, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి మే 19:** తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవానికి భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గం లోని మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. తెలంగాణ గడ్డపై ఉన్న జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి నినాదాలు చట్టాలుగా మారాలంటే రాష్ట్రంలో మరో 20 ఏళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి అన్నారు.

ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభించిన ఈరోజు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన సుదినం అన్నారు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమం ఇది అని పేర్కొన్నారు. నినాదాలను చట్టంగా మారుస్తున్న ఈ తరణం లో తన జన్మ ధన్యమైందని, వజ్రం లాంటి ముఖ్యమంత్రి, వజ్రాల లాంటి మంత్రుల హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించింది అన్నారు. తరతరాలుగా అడవిలో మగ్గిపోతూ, సంపద లేక మదనపడుతూ రక్తాన్ని ఫణంగా పెట్టి పోరాడిన ఇంతకాలం గిరిజనులు లాభం పొందలేదు అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువచ్చిన నల్లమల డిక్లరేషన్తో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. నల్లమల డిక్లరేషన్ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తాం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అపారమైన ప్రేమ తరతరాలుగా వెనుకబడ్డ బిడ్డలకు మేలు చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో నల్లమల డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్టు తెలిపారు.ఏమి పొందలేక దూరంగా ఉన్న గిరిజన బిడ్డలకు 12,600 కోట్లతో పథకాన్ని ప్రారంభించడం ఓ గొప్ప సాహసంగా డిప్యూటీ సీఎం అభివర్ణించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఈ పథకం చేయూతని ఇస్తుంది అన్నారు. ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే అవకాడో వంటి పంటలను గిరిజనులకు అందుబాటులోకి తీసుకు వచ్చాము, ఈ పంట రెండు సంవత్సరాల్లో ఫలితాలు ఇస్తుంది ఆలోపు గిరిజనులకు ఆదాయం వచ్చేలా అంతర పంటలు సాగుకు ఉచితంగా ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు పంపిణీ చేస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు.

10 సంవత్సరాల పాటు అన్యాయానికి గురైన రాష్ట్ర ప్రజలను విముక్తి చేసేందుకు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి గత ఎన్నికల ముందు భారీ సభలు నిర్వహించగా సీఎల్పీ నేతగా నేను పీపుల్స్ మార్చి పేరిట ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశామని వివరించారు. ఆనాడు నల్లమల్ల ప్రాంతాల్లో పర్యటించినప్పుడు వారి గుండెల చప్పుడు విన్నాం, వారి ఆవేదనలు అర్థం చేసుకున్నాం ఆ గుండెల చప్పుడు నుంచి వచ్చిందే నల్లమల డిక్లరేషన్ అన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారు అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తాం అని ప్రకటించారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతున్నట్టు ప్రకటించారు.ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండి..

ఇందిరా జలవికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం అని తెలిపారు. సంపద సృష్టిస్తాం ప్రతిపక్ష పేదల కోసం ఖర్చు చేస్తాం అన్నారు, ఈ ఆలోచనలో భాగంగానే ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. రాష్ట్రంలోని ప్రిమిటివ్ ట్రైబ్స్ అందరికీ ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ప్రకటించిన సీఎం గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇస్తున్నాను అన్నారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించబోతున్నాం అని తెలిపారు. ప్రతి పాఠశాలను సుమారు 25 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్నాం, మొదటి దశలో 104 పాఠశాలలు ఒకేసారి మంజూరు చేసాం ఇందుకుగాను 11,600 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. 10 సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్క రోజు కూడా పేద బిడ్డల ఆహారం గురించి ఆలోచించలేదు సీఎం రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కాగానే క్యాబినెట్ సహచరులు అందర్నీ కూర్చోబెట్టి ధరలు పెరిగాయి సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల డైట్ చార్జీలు 40% పెంచండి, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచండి అంటూ ఆదేశాలు ఇచ్చారని వివరించారు







